క్లుప్తంగా

బిస్కెట్ల వితరణ

ప్రకాశం నగర్: విజయవాడ వరద ప్రభావిత బాధితులకు గెయిల్ రాజమహేంద్రవరం శాఖ ఉద్యోగులు సోమవారం సుమారు రూ.40 వేల విలువైన బిస్కెట్లు వితరణ చేశారు. ఈ మేరకు స్థానిక గెయిల్ కార్యాలయం ఆవరణ నుంచి ప్రత్యేక వాహనంలో వాటిని తరలించారు.

ఆభరణాల చోరీ కేసులో ముగ్గురి అరెస్టు

చాగల్లు: ఇటీవల ఓ మహిళ మెడలో నుంచి బంగారం ఆభరణాలను దొంగిలించిన ముగ్గురిని కొవ్వూరు రూరల్ సీఐ పి.విజయబాబు ఆధ్వర్యంలో చాగల్లు ఎస్సై నరేంద్ర అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో రాజానగరం మండలం కొంతమూరు గ్రామానికి చెందిన వేమగిరి హరీష్, రామిశెట్టి నాగేశ్వరరావు, మోర్త వెంకటేష్ అనే వారున్నారు. గత నెల 28వ తేదీ ఉదయాన్నే గారపాటి సంపూర్ణ ప్రభావతి అనే మహిళ పశివేదల నుంచి నెలటూరు వైపునకు వాకింగ్ చేస్తూ వెళుతోంది. దారి కాచిన పై ముగ్గురూ ఆమె మెడలోని రూ.రెండు లక్షల విలువైన బంగారు ఆభరణాలను అపహరించుకుపోయారు.ఆమె ఇచ్చిన ఫిర్యాదు మేరకు చాగల్లు పోలీసులు నిందితులను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి చోరీ సొత్తును రికవరీ చేశారు. నిందితులు ముగ్గురినీ నిడదవోలు కోర్టులో హాజరు పరచగా మేజిస్ట్రేట్ వారికి 14 రోజుల రిమాండ్ విధించినట్టు చాగల్లు ఎస్సై నరేంద్ర తెలిపారు.

బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

ప్రకాశం నగర్: వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి ఎస్.కిరణ్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కోస్తా జిల్లాలతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. యుద్ధ ప్రాతిపదికన ప్రభుత్వం తక్షణ సహాయక చర్యలు చేపట్టడంతో పాటు మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.28 లక్షల చొప్పున అందజేయాలని కోరారు.

చెకుముకి సంబరాల పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీఈవో వాసుదేవరావు

కంబాలచెరువు: జనవిజ్ఞాన వేదిక చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్‌ను జిల్లా విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు సోమవారం డీఈవో కార్యాలయంలో ఆవిష్కరించారు. అధ్యక్షుడు ఎం.మల్లికార్జునరావు మాట్లాడుతూ 8, 9,10 తరగతుల విద్యార్థులందరూ ఈ పరీక్ష రాయవచ్చని, తెలుగు, ఇంగ్లిష్ మీడియంలో పరీక్ష నిర్వహిస్తామన్నారు. కన్వీనర్ ఎస్.రవిబాబు మాట్లాడుతూ చెకుముకి పరీక్ష పాఠశాల స్థాయిలో ఈ నెల 25న, మండల స్థాయిలో అక్టోబర్ 1న, జిల్లా స్థాయిలో అక్టోబర్ 27న, రాష్ట్రస్థాయిలో నవంబర్ 9 ,10 తేదీలలో జరుగుతుందన్నారు.

'నైతికతే నిజమైన స్వేచ్ఛ'పై ఉద్యమం

సీటీఆర్ఐ: నైతికతే నిజమైన స్వేచ్ఛ అని జమాతే ఇస్లామీ హింద్ జాతీయ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ సలీం ఇంజనీర్ అన్నారు. ఆ సంస్థ మహిళా విభాగం జాతీయస్థాయిలో నైతికతే నిజమైన స్వేచ్ఛ అనే నినాదంతో సెప్టెంబర్‌లో ఒక అవగాహన ఉద్యమాన్ని నిర్వహిస్తోంది. అందులో భాగంగా రాజమహేంద్రవరం శాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం నిర్వహించిన సమావేశంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సలీం ఇంజనీర్ మాట్లాడుతూ నిజమైన స్వేచ్ఛ అనేది కేవలం నైతికతతోనే సాధ్యమనే యధార్థాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే సదుద్దేశంతో ఈ జాతీయ స్థాయి ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు ముహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ ఈ ఉద్యమంలో భాగంగా విద్యార్థులు, మహిళలకు అవగాహన కార్యక్రమాలు, కార్నర్ మీటింగ్‌లు, కౌన్సిలింగ్ సెషన్లు, వివిధ పోటీలు నిర్వహిస్తామన్నారు.

రౌడీ షీటర్‌పై దాడి

కంబాలచెరువు: ఆల్కట్‌గార్డెన్‌లో రౌడీషీటర్‌పై దాడి చేసిన సంఘటనపై రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. వి.పోసి అనే రౌడీషీటర్ ఆదివారం రాత్రి ఒంటి గంట సమయంలో కైలాసభూమిలో కూర్చుని మద్యం తాగుతున్నాడు. ఆ సమయంలో లోకేష్, మధు, వరుణ్, నాని, సాయి వచ్చి అతడితో ఘర్షణకు దిగారు. ఈ నేపథ్యంలో ఇనుప రాడ్డుతో పోసి తలపై బాదారు. విషయం తెలిసిన పోలీసులు బాధితుడ్ని చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జరిగిన సంఘటపై కేసు నమోదు చేశారు.

వివాహిత అదృశ్యం

ఇన్నీసుపేటకు వివాహిత గత నెల 28వ తేదీ నుంచి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె తల్లి ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

లాలాచెరువు సమీపంలోని సర్వీస్ రోడ్డులో రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటోను ప్రకాశం నగర్ పోలీసులు పట్టుకున్నారు. రామకృష్ణ అనే వ్యక్తి 500 కేజీల రేషన్ బియ్యాన్ని రాజమహేంద్రవరం వస్తున్నాడు. లాలాచెరువు సర్వీస్ రోడ్డులోకి వచ్చేసరికి పోలీసులు అతడిని పట్టుకున్నారు. ఆటోను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.



రాజమహేంద్రవరంలో వైఎస్సార్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మేడపాటి షర్మిలారెడ్డి



తొర్రేడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



చందన గార్డెన్స్‌లో చీరలు పంపిణీ చేస్తున్న మాజీ మంత్రి వేణు, చందన నాగేశ్వర్

వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి

- మాజీ ఎంపీ భరత్ రామ్
- వాడవాడలా మహానేతకు నివాళి

రాజమహేంద్రవరం సిటీ: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాల సాధనకు కృషి చేద్దామని మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. వైఎస్సార్ వర్ధంతిని సిటీ, రూరల్ నియోజకవర్గాలలో సోమవారం నిర్వహించారు. మహానేత విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్గాని ఎస్టేట్‌లోని వైఎస్సార్ సీపీ కార్యాలయం, కోటగుమ్మం సెంటర్‌లోని రాజశేఖరరెడ్డి విగ్రహానికి మాజీ ఎంపీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో వైఎస్ రాజశేఖరరెడ్డి ఆదర్శనీయులన్నారు. తండ్రి ఆశయ సాధన కోసం మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.

▸▸ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇన్‌చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ పార్లమెంట్ కార్యాలయంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, ఏపీఐడీసీ స్టేట్ డైరెక్టర్ కానుబోయిన సాగర్, నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, మజ్జి అప్పారావు, కాటం రజనీకాంత్, వైఎస్సార్ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక, పార్టీ నాయకులు బురిడి త్రిమూర్తులు, అనిల్, స్వరూప్ పాల్గొన్నారు.



కడియపులంకలో వైఎస్సార్ విగ్రహానికి పుష్పాంజలి ఘటిస్తున్న డీసీసీబీ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు

▸▸ మహానేత రాజశేఖరరెడ్డి సంక్షేమ కీర్తి అజరామరమని గౌతమీ జీవకారుణ్య సంఘం మాజీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ బర్రే కొండబాబు కొనియాడారు. క్వారీ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఏపీఐడీసీ స్టేట్ డైరెక్టర్ కానుబోయిన సాగర్, గారా చంటిబాబు పాల్గొన్నారు.

▸▸ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పేపర్ మిల్లు ఎదురుగా గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజమహేంద్రి గోదావరి పరిరక్షణ సమితి చైర్మన్ డాక్టర్ టీకే విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పేదలకు రగ్గులు పంపిణీ నిర్వహించారు. నగర అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో దేవుడు వైఎస్సార్

రాజమహేంద్రవరం రూరల్: వైఎస్సార్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో దేవుడిగా కొలువయ్యారని మాజీ మంత్రి, వైఎస్సార్ రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. స్థానిక చందన గార్డెన్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ చందన నాగేశ్వర్ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి వేణు, చందన నాగేశ్వర్‌తో కలిసి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళలు, వృద్ధులకు చీరలు, దుస్తులను పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ రేలంగి వీర వెంకట సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ నక్కా రాజబాబు, మాజీ జెడ్పీటీసీ దొంతంశెట్టి చిన వీరభద్రయ్య, ఎస్‌రెడ్ క్యాప్‌రాష్ట్ర మాజీ డైరెక్టర్ అండాడి సత్యప్రియ, జేసీఎస్ ఇన్‌చార్జులు తాటికొండ విష్ణు, తాడాల చక్రవర్తి, రాజమౌళి పాల్గొన్నారు.

▸▸ బొమ్మూరు వైఎస్సార్ సెంటర్‌లో ప్రముఖ న్యాయవాది, గొందేశి పూర్ణచంద్రారెడ్డి చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకుడు గొందేశి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు ముద్దాల అను పర్యవేక్షణలో, మోరంపూడి జంక్షన్‌లో పార్టీ నాయకులు చీరా రాజు, బొప్పన సుబ్బారావు ఆధ్వర్యంలో, రాజవోలులో వైస్ ఎంపీపీ నక్కా రాజబాబు ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైఎస్సార్ సీపీ సాంస్కృతిక విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ నాగులపల్లి ఆశ, హార్లిక్స్ ఫ్యాక్టరీ యూనియన్ జనరల్ సెక్రటరీ గోలి దేవసహాయం(పెద్ద), మాజీ ఎంపీటీసీ నక్కా శ్యాంబాబు, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెయ్యల రాజేష్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యెనుముల త్యాగరాజు, నాయకులు నక్కా రాజేంద్ర, దాసరి శివకుమార్, పడాల వీరరాఘవరెడ్డి పాల్గొన్నారు.

▸▸ తొర్రేడులో వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. వైఎస్సార్, జక్కంపూడి విగ్రహాలకు పార్టీ నాయకులు ఉప్పులూరి రాము, మాజీ సొసైటీ అధ్యక్షులు చిట్టూరి వెంకటరావు, దండమూడి అర్జునరావు నివాళులర్పించారు. శాటిలైట్‌సిటీలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు.

పేదల పెన్నిధి

కడియం: పేదల పాలిట పెన్నిధిగా నిలిచిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డిని మండల ప్రజలు సోమవారం స్మరించుకున్నారు. వైఎస్సార్ వర్ధంతిని పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లోని ఆయన విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. కడియంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు (బాబు) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాజీ సర్పంచ్ దాసరి శేషగిరి, నాయకులు ఈలి గోపాలం, తిరుమలశెట్టి శ్రీను, కొత్తపల్లి శివాజీ, ఆకుల సుధాకర్, రాణా హరిశ్చంద్ర పాల్గొన్నారు.

▸▸ వేమగిరి హైవే జంక్షన్‌లో సొసైటీ చైర్మన్ వెలుగుబంటి అచ్యుతరామ్, పార్టీ నాయకులు విప్పర్తి ఫణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి వేణు హాజరై వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నక్కా రాజబాబు, గుబ్బల నాగార్జున, నరాల శ్రీను, తిరుమలశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

▸▸ జాతీయ రహదారిపై కడియపులంక వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బోడపాటి సత్యనారాయణ, తాడల విష్ణు చక్రవర్తి, తిరుమలశెట్టి శ్రీనివాస్, ఊటుకూరు శైలజ, బోడపాటి మూర్తి, బోర్సు వీర్రాజు, మండెల శ్రీధర్, గంధం శ్రీను, వెంకన్న, జంగా కేదార్, పిన్నమరెడ్డి సూర్యచంద్రం, కురుమళ్ల ఆంజనేయులు పాల్గొన్నారు. కడియపులంక పంచాయతీ పరిధి బుర్రిలంకలోని వైఎస్సార్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.

▸▸ కడియపులంక దోసాలమ్మకాలనీలో వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ ఈలి గోపాలం ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు.

▸▸ జేగురుపాడులో పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ ఆకుల సుధాకర్, మాజీ ఎంపీటీసీ నాగిరెడ్డి వీరశివాజీ, పాలపర్తి ప్రకాష్ కుమార్, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

▸▸ మురమండలో గారపాటి వెంకటరమణమూర్తి, ఎంపీటీసీ మెల్లిమి మంగ గంగరాజు తదితరులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాతూరి బుల్లిరాజు, బిళ్ళకుర్తి గంగాజలం, పల్లి ప్రసాద్, గెడ్డం విశాఖ, బలుగూరి గోవిందు, సూరంపూడి నాగు, చల్లంకి, కృష్ణ పాల్గొన్నారు.



క్వారీ సెంటర్‌లో రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న బర్రే కొండబాబు తదితరులు



శాటిలైట్‌సిటీ గ్రామంలో వైఎస్సార్‌కు నివాళి..



కడియంలో వైఎస్సార్‌కు పుష్పాంజలి ఘటిస్తున్న మాజీ మంత్రి చెల్లుబోయిన వేణు తదితరులు

సేవలు చిరస్మరణీయం

ధవళేశ్వరం: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు చిరస్మరణీయమని మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ అన్నారు. ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ సెంటర్, బ్యారేజ్ సెంటర్‌లో వైఎస్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. నక్కా రాజబాబు, సాధనాల చంద్రశేఖర్(శివ),గరగ శ్రీనివాసరావు, షట్టర్ బాషా, బోడపాటి కుమార్, గోలి దేవ, ఎస్‌వీ శేఖర్, డాక్టర్ చొల్లంగి సత్యగిరి, గునిపె అశోక్, పేర్ల బాసి, మిరప రమేష్, మోర్త పావనమూర్తి, ముత్యాల పోసికుమార్, పందెళ్ల భానుప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ధవళేశ్వరం పోలీస్‌స్టేషన్ సెంటర్‌లో..

ప్రజల నమ్మకంతోనే ఎల్‌ఐసీ ప్రగతి

రాజమహేంద్రవరం రూరల్: ప్రజల నమ్మకం, ఆదరణతోనే జీవిత బీమా సంస్థ ముందుకు సాగుతోందని సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.సంధ్యారాణి అన్నారు. మోరంపూడిలోని జీవిత బీమా సంస్థ ప్రధాన కార్యాలయంలో సోమవారం జీవిత బీమా వారోత్సవాల సందర్భంగా ఎల్‌ఐసీ పతాకాన్ని ఆమె ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. సంధ్యారాణి మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ ప్రపంచంలోనే నాలుగో అతి పెద్ద సంస్థగా అభివృద్ధి చెందడానికి పాలసీదారులకు అందిస్తున్న నాణ్యమైన సేవలే కారణమన్నారు. సౌత్ సెంట్రల్ జోన్‌లో రాజమండ్రి డివిజన్ ప్రథమ స్థానంలో నిలవడానికి సహకరించిన ఏజెంట్లు, డెవలప్‌మెంట్ ఆఫీసర్లు, సిబ్బందికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ త్వరలో అమల్లోకి రానున్న మహిళల ప్రత్యేక ఏజెన్సీలు కూడా సంస్థ అభివృద్ధికి సహకరిస్తాయన్నారు. సీఆర్ఎం మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ బీమా వారోత్సవాల సందర్భంగా వైద్య శిబిరాలు, వాక్ ఫర్ హెల్త్ ఆర్గాన్ డొనేషన్‌పై అవగాహన, పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు, ఉద్యోగులకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం నాయకులు ఎం కోదండరామ్, గుబ్బల రాంబాబు, క్లాస్ వన్ అధికారుల సంఘం నాయకులు ప్రసాద్, డెవలప్మెంట్ ఆఫీసర్ల సంఘం నాయకులు సాయి శ్రీనివాస్, సేల్స్ మేనేజర్ శ్రీనివాస్, గన్నయ్య, కిషోర్, విశ్వనాథ్, సుబ్బరాయశాస్త్రి, నాగబాబు, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.



జ్యోతిప్రజ్వలన చేసి జీవిత బీమా వారోత్సవాలను ప్రారంభిస్తున్న సీనియర్ డివిజనల్ మేనేజర్ సంధ్యారాణి

గంజాయి కోసం బైక్‌ల దొంగతనం

కంబాలచెరువు: గంజాయిని కొనుగోలు చేసేందుకు బైకులను దొంగతనం చేస్తున్న ఆరుగురిని రాజమహేంద్రవరం ఒకటో పట్టణ పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. వారి నుంచి 20 కేజీల గంజాయి, దొంగిలించిన పది మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే.. రాజమహేంద్రవరం సుబ్బారావు నగర్‌కు చెందిన తెలంసాయి భార్గవ్, అంబేడ్కర్ నగర్‌కు చెందిన నేతల వివేక్, రెల్లిపేటకు చెందిన రాయి సింహాద్రి, తాడితోటకు చెందిన దాసరి చందు, వీరభద్రనగర్‌కు చెందిన సోరా దుర్గ గంజాయి విక్రయాలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో పెద్ద మొత్తంలో గంజాయిని కొనుగోలు చేసేందుకు నిర్ణయించుకున్నాడు. దానికి కావాల్సిన డబ్బుల కోసం ద్విచక్ర వాహనాలను దొంగతనం చేయడం ప్రారంభించారు. ఇలా పది మోటారు సైకిళ్లు దొంగతనం చేసి, వాటిని అమ్మకం ద్వారా వచ్చిన సొమ్ముతో గంజాయి కొనుగోలు చేశారు. జాంపేట సమీపంలోని ముగ్గపేట వద్ద గంజాయితో వీరు ఉండగా వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.మురళీకృష్ణ, సబ్ ఇన్‌స్పెక్టర్ జె.ఆదినారాయణ తమ సిబ్బందితో ఆ ప్రాంతంలో దాడి చేశారు. నిందితులను పట్టుకుని, వారి నుంచి ఒక కారు, పది మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న మోటారు సైకిళ్లు

మట్టి గణపతి విగ్రహాలనే పూజిద్దాం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ప్రశాంతి తదితరులు

సీటీఆర్ఐ: పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి గణపతి విగ్రహాలనే పూజించాలని కలెక్టర్ పి.ప్రశాంతి విజ్ఞప్తి చేశారు. సోమవారం కలెక్టర్ విడిది కార్యాలయంలో శ్రీ విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 'మట్టి విగ్రహాలనే పూజిద్దాం – పర్యావరణాన్ని కాపాడుదాం' అనే పోస్టర్‌ని జాయింట్ కలెక్టర్ చిన్న రాముడుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా మట్టి గణపతి విగ్రహాలకు మాత్రమే పూజలు చేయాలన్నారు. ఈ విషయంపై ప్రజలను స్వచ్ఛంద సంస్థలు చైతన్యపర్చాలన్నారు. డీఆర్ఓ జి.నరసింహులు, శ్రీ వి/్ఞాన వేదిక స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు కంతేటి వెంకటరాజు, సీహెచ్ రంగసాయి పాల్గొన్నారు.

యర్రమోతు ధర్మరాజుకు సన్మానం



ధర్మరాజును సన్మానిస్తున్న శెట్టిబలిజ సంఘ నాయకులు

ధవళేశ్వరం: ది ఆర్యాపురం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు డైరెక్టర్‌గా ఎన్నికైన ధవళేశ్వరానికి చెందిన యర్రమోతు ధర్మరాజును ఆ గ్రామ శెట్టిబలిజ సంఘ నాయకులు సోమవారం ఘనంగా సన్మానించారు. గ్రామం నుంచి మొదటిసారిగా బ్యాంకు డైరెక్టర్‌గా ధర్మరాజు ఎన్నికవ్వడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కేతా శ్రీను, బత్తిన ఏడుకొండలు, బత్తిన ప్రసాద్, దొమ్మేటి రవికుమార్, నాగరాజు పాల్గొన్నారు.

మాగుడు తెగులుకు నివారణా చర్యలు

కడియం: ప్రస్తుత సీజన్‌లో వరిని ఆశించిన మాగుడు తెగులు నివారణకు రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ చల్లా వెంకట నరసింహారావు, ప్రధాన శాస్త్రవేత్త మానుకొండ శ్రీనివాస్ అన్నారు. కడియం ఆవలో నీటమునిగిన వరి పొలాలను మండల వ్యవసాయాధికారి కె.ద్వారకాదేవితో కలిసి సోమవారం వారు పరిశీలించారు. ఎడతెరిపిలేని వర్షాలు, ఉష్ణోగ్రతలలో మార్పుల కారణంగా బాక్టీరియా ఆకుఎండుతెగులు ఆశించే అవకాశం ఉందన్నారు. తెగులు నిర్ధారణకు ఎండిన ఆకులను ముక్కలుగా కత్తిరించి మంచినీటితో ఉన్న గ్లాసులో వేయాలన్నారు. అరగంట తరువాత నీరు పసుపురంగులోకి మారుతుందన్నారు. ఈ లక్షణాల ద్వారా బాక్టీరియా ఆకుఎండుతెగులు ఆశించినట్లుగా రైతులు గమనించుకోవాలన్నారు. ఈ లక్షణాలు కన్పిస్తే వెంటనే పొలంలో నిలిచిన నీటిని 2, 3 సార్లు మురుగునీటి కాలువల ద్వారా బయటకు తీసివేసి, కొత్త నీరు పెట్టాలన్నారు. తెగులు సోకిన పొలానికి నత్రజని ఎరువుల వాడకం తగ్గించాలన్నారు.



కడియం ఆవలో వరి పొలాలను పరిశీలిస్తున్న నరసింహారావు తదితరులు

రైళ్ల రద్దుతో ప్రయాణికుల అవస్థలు



రైల్వే స్టేషన్‌లో రైళ్ల కోసం ఎదురు చూస్తున్న ప్రయాణికులు

రాజమహేంద్రవరం సిటీ: భారీ వర్షాల నేపథ్యంలో పలు రైళ్లు రద్దు కావడంతో రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో జన్మభూమి, రత్నాచల్, గౌతమి, గోదావరి, విశాఖ, గరీబ్ రథ్, విశాఖపట్నం -మహబూబ్ నగర్, ఎల్టీటీ లోకమాన్య తిలక్, వందేభారత్, తిరుమల ఎక్స్‌ప్రెస్‌లను సోమవారం రద్దు చేశారు. అలాగే రద్దు కాని రైళ్లు కూడా ఆలస్యంగా నడిచాయి. వాటిని ఎక్కేందుకు ప్రయాణికులు నిరీక్షించారు. అలాగే రైల్వే స్టేషన్ మెయిన్ గేటు వద్ద ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ కొనసాగుతోంది. రైళ్ల రాకపోకలను తెలుసుకునేందుకు 0883 2420541 నంబర్‌కు ప్రయాణికులు సంప్రదించాలని సీటీఐ సుంకర చంద్రమౌళి కోరారు.

ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

బిక్కవోలు: వాతావరణం దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కొంకుదురు పీహెచ్‌సీ వైద్యురాలు జి.విజయలక్ష్మి అన్నారు. బలభద్రపురంలోని సచివాలయం – 3 వద్ద సోమవారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి వైద్య పరీక్షలు జరిపారు. వారిలో 12 మందికి సాధారణ జ్వరం ఉన్నట్టు గుర్తించారు. డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ వాతావరణ మార్పులతో జ్వరం, దగ్గు, వాంతులు, నీరసంగా ఉంటుందన్నారు. రెండు రోజులు మించి ఈ లక్షణాలుంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలోని సర్పంచ్ బుంగా రామారావు, గణేష్ పాల్గొన్నారు.

పవన్ అభిమానుల రక్తదానం

కడియం: డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పుట్టినరోజును పురస్కరించుకుని ఆయన అభిమానులు పలుచోట్ల రక్తదాన శిబిరాలు నిర్వహించారు. చిరు సేవాసమితి వ్యవస్థాపకుడు గెడ్డం శివరత్న గణపతి (శివ) ఆధ్వర్యంలో కడియపులంక పరిధిలోని బుర్రిలంక ప్రాథమిక పాఠశాలలో శిబిరం జరిగింది. వేమగిరిలో అభిమానులు పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు.

రాజమహేంద్రవరంలో..

సీటీఆర్ఐ: జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక నందం గని రాజు జంక్షన్ వద్ద మొక్కలు నాటారు. దేవీచౌక్ సెంటర్‌లో భవన నిర్మాణ కార్మికులకు అల్పాహారం అందించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, జనసేన పార్టీ సిటీ ఇన్‌చార్జి అత్తి సత్యనారాయణ మొక్కలు నాటారు.